# తెలంగాణ ప్రభుత్వం

## జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, ఉమ్మడి ఖమ్మం జిల్లా.

## దివ్యాంగుల (వికలాంగుల) ప్రత్యేక ఉద్యోగాల ప్రకటన

రిఫరెన్స్ నెం. D2/572/SRD/2017

తేది: 22-08-2017.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ శాఖలలో దివ్యాంగుల కొరకు రిజర్వు చేయబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2017.**

1. దివ్యాంగుల ప్రత్యేక ఉద్యోగ ప్రకటన గ్రూప్-IV మరియు గ్రూప్-IV కాని ఉద్యోగాల పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజుల లోగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను శ్రీయుత జిల్లా కలెక్టర్ గారికార్యాలయము, ఖమ్మం నందు మరియు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం అందుబాటులో గల కార్యాలయము నందు దాఖలు చేయవలెను.

2. వయస్సు తేది: 01-07-2017 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సం॥లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు 54సం॥లు దాటి ఉండరాదు.

3. G.O.Ms.No.31, Women Development & Child Welfare (DW) Department, తేది: 01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డు సదరం ద్వారా జారీ చేయబడి కనీసం 40% వైకల్యముతో ధృవీకరణ ప్రతం దరఖాస్తుతో పాటు జతపరచాలి. బధిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్‌కు సూచించిన కనీస అంగవైకల్య అర్హత అనగా ఆడియోగ్రామ్ ద్వారా 85 డెసిబుల్స్ వినికిడి లోపం కలిగి ఉండాలి. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగవైకల్యశాతం గల అభ్యర్థులను ఎంపికలో ప్రాధాన్యత కల్పించబడును.

4. అభ్యర్థులు తాము దరఖాస్తుతోపాటు విద్యార్హతలు/ స్టడీ సర్టిఫికెట్స్/త/టెక్నికల్/ఇతర అర్హతలు తెలుపు ధృవపత్రముల ప్రతులను తప్పక జతపరచాలి. దరఖాస్తులో దరఖాస్తు దారుని ఫోన్ నెంబర్ తప్పక సూచించవలెను.

5. దరఖాస్తుతో జతపరిచే ధృవ ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించాలి.

6. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడి సర్టిఫికేట్ జతచేయాలి. పాఠశాలలో చదవని పక్షంలో ఆ కాలానికి సంబంధించి తత్సంబంధ తహసిల్దారుచే పొందిన నివాస ధృవీకరణ పత్రము జతచేయాలి.

7. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన కనీస ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) మరియు స్టడీ సర్టిఫికెట్ తప్పక జతపరచవలెను. అలా జత చేయని పక్షములో దరఖాస్తును తిరస్కరించబడును.

8. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

9. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలసి ఉంటుంది. లేనిచో అభ్యర్థి మొదట సూచించిన ఉద్యోగమునకు మాత్రమే అట్టి దరఖాస్తును పరిశీలించబడుతుంది.

10. **www.khammam.telangana.gov.in వెబ్‌సైట్ నందు దరఖాస్తు ఫారం** పూర్తి చేసిన ధరఖాస్తు ఫారములు శ్రీయుత జిల్లా కలెక్టర్ గారికార్యాలయము, ఖమ్మం నందు మరియు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం అందుబాటులో గల కార్యాలయము నందు నేరుగా గాని/పోస్టు ద్వారా గాని ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తున్నారో స్పష్టంగా వ్రాసి అన్ని ధృవీకరణ పత్రములను జత చేసి నిర్ణీత తేదిలోగా ధరఖాస్తులు స్వీకరించబడును. నిర్ణీత తేది తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

ఎ) గ్రూప్-IV ఉద్యోగ ఖాళీల వివరాలు:

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | టైపిస్టు | 05 | 03(జనరల్) | 01(జనరల్) | 01(జనరల్) | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత, టెక్నికల్ బోర్డు నుండి తెలుగు టైప్ రైటింగ్ హైయ్యర్/ఇంగ్లీషు లో హైయ్యర్ ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమేషన్ (యం.యస్.ఆఫీస్) నందు ప్రావీణ్యతతో పాటు కంప్యూటర్ అనుబంధ సాఫ్ట్‌వేర్‌ల పరిజ్ఞానం కల్గిఉండాలి. |
| 2 | జూనియర్ అసిస్టెంట్ | 02 | 01 (ఉమెన్) | 01 (జనరల్) | - | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు ఆఫీస్ ఆటోమేషన్(యం.యస్.ఆఫీస్) నందు ప్రావీణ్యతతోపాటు కంప్యూటర్ అనుబంధ సాఫ్ట్‌వేర్‌ల పరిజ్ఞానం కల్గిఉండాలి. |
| 3 | జూనియర్ స్టెనో | 01 | 01(జనరల్) | - | - | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత, టెక్నికల్ బోర్డు నుండి షార్ట్ హ్యాండ్ మరియు టైప్ రైటింగ్ఇంగ్లీష్/తెలుగు లో హైయర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణత మరియు ఆఫీస్ టోమేషన్(యం.యస్.ఆఫీస్) నందు ప్రావీణ్యతతోపాటు కంప్యూటర్ అనుబంధ సాఫ్ట్‌వేర్‌ల పరిజ్ఞానం కల్గిఉండాలి. |
| 4 | యం.పి.హెచ్.డబ్ల్యు (యఫ్) | 06 | - | - | 06(ఉమెన్) | ఏదేని గుర్తింపు పొందిన పాఠశాల నందు 10వ తరగతి ఉత్తీర్ణత మరియు యం.పి.హెచ్.డబ్లు(యఫ్) ట్రైనింగ్ (మల్టీపర్పస్ హెల్త్ ట్రైనింగ్) మరియు పారా మెడికల్ బోర్డు హైదరాబాద్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కల్గి ఉండాలి. |
| 5 | లైబ్రేరియన్ | 01 | - | - | 01(జనరల్) | ఏదేని గుర్తింపు పొందిన కళాశాల నందు ఇంటర్ ఉత్తీర్ణత మరియు లైబ్రేరియన్ సైన్స్ సర్టిఫికెట్ కార్సు (సియల్ఐసి) ఉత్తీర్ణత. |
| | మొత్తము | 15 | 05 | 02 | 08 | |

నోట్: టైప్‌రైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీషు హయ్యర్ అభ్యర్థులు లభ్యంకాని పక్షంలో, టైప్‌రైటింగ్ లోయర్ అభ్యర్థులు పరిశీలింపబడుతారు.

**గ్రూప్-IV రిక్రూట్‌మెంట్ విధానము:** G.O.Ms.No.133, 135 GA (SER-B) Dept. తేది: 12-05-2014 ప్రకారము డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారము మరియు సర్వీస్ కమీషన్/డి.యస్.సి. చే నిర్వహించబడు ఆఫీస్ అటోమెషన్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానము పై పరీక్ష నిర్వహించబడును. ఇట్టి పరీక్ష నందు అర్హత సాధించిన వారిని డిగ్రీ మెరిట్ ప్రకారము జూనియర్ అసిస్టెంట్/టైపిస్ట్/ జూనియర్ స్టెనో నియామకాలు జరుగుతాయి. G.O.Ms.No.74, GA (SER-A) Dept. తేది: 14-02-2007 ప్రకారము వివిధ వైకల్యాలతో వికలాంగులైనవారి కోసం గ్రూప్-IV సర్వీసులలో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి DSC చే అనుసరించబడే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ విధానంలో వ్రాత పరీక్షలు మరియు మౌఖిక ఇంటర్వ్యూలు రద్దు చేయబడినాయి.

బి) గ్రూప్-IV కాని (నాల్గవ తరగతి) ఉద్యోగ ఖాళీల వివరాలు:

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | 02 | - | - | 02(జ) | ఏదైన గుర్తింపు పొందిన పాఠశాల నందు ఏడవ తరగతి ఉత్తీర్ణత. |
| 2 | ఫిషర్‌మెన్ | 01 | - | 01(జ) | - | ఏదైన గుర్తింపు పొందిన పాఠశాల నందు ఏడవ తరగతి ఉత్తీర్ణత మరియు మంచినీటి చేపల శిక్షణ కేంద్రము వరంగల్, నందు 3 నెలల ఉత్తీర్ణత సర్టిఫికెట్ కల్గి ఉండాలి. |
| | మొత్తము | 03 | 0 | 01 | 02 | |

నోట్: అంధులు మరియు బధిరులు వారికొరకై నడుపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినట్లైతే వారియొక్క తల్లిదండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు.

గ్రూప్-IV కాని (నాల్గవ తరగతి)ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ విధానము:అంగవైకల్య శాతం నకు 7.5% మరియు వయస్సుకు 2.5% ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయబడును.

**www.khammam.telangana.gov.in** వెబ్‌సైట్ నందు దరఖాస్తు ఫారం మరియు నోటిఫికెషన్ వివరములు లభించును.

జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా.

DWO